**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**

**ఉద్యాన శాఖ**

**విజయనగరం జిల్లా**

**బహుళ ప్రయోజన విస్తరణ అధికారులు (MPEOs) కాంట్రాక్టు పద్ధతిపై 2వ దశ నియామకపు ప్రకటన.**

**రేఖా సంఖ్యా. నెం.హెచ్(1) 52 / 2015**

**తేది. 19 /07/2016**

జి.ఓ.యమ్.ఎస్.నెం.297 తేది. 28/04/2016 అగ్రికల్చర్ & కోఆపరేషన్ (H & S) మరియు ఉద్యాన శాఖ కమీషనర్ మరియు ఎక్స్ అఫీషియో సెక్రటరీ (Horti. & Seri.) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేఖ సంఖ్య Estt.II(1)53/2015 లో తెలియజేయబడిన నిబంధనల ప్రకారం విజయనగరం జిల్లాలో ఒక సంవత్సరము పనిచేయుటకు కాంట్రాక్టు పద్ధతిపై 2వ దశలో బహుళ ప్రయోజన విస్తరణ అధికారులు (MPEOs) 46 మందిని రిజర్వేషన్ రూల్స్ మరియు రోస్టర్ పద్ధతి పై నియమించుటకు దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి. రిజర్వేషన్ వివరములు క్రింది విధముగా తెలియచేయడమైనది.

| రిజర్వేషన్ వివరములు | OC | OC (W) | OC (EX-SER) | OC (PH-VH) (W) | OC (PH-HH) | OC (PH-OH) | BC-A | BC-A (W) | BC-B | BC-B (W) | BC-C | BC-D | BC-D (W) | BC-E | BC-E (W) | SC | SC (W) | ST | ST (W) | TOTAL |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| లోకల్ | 10 | 6 | - | - | - | 1 | 3 | 1 | 2 | 1 | - | 1 | 1 | 2 | - | 5 | 2 | 1 | 1 | 37 |
| నాన్ లోకల్ | - | - | 2 | 1 | 1 | - | - | - | 1 | - | 1 | - | - | - | 1 | - | - | 2 | - | 9 |
| మొత్తం | 10 | 6 | 2 | 1 | 1 | 1 | 3 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 2 | 1 | 5 | 2 | 3 | 1 | 46 |

**నియామకపు నిబంధనలు :-**

1) విద్యార్హత :-ఈ క్రింది వానిలో ఏదైనా ఒకటి ఉత్తీర్ణత పొందవలెను.

ఎ) కేటగిరి – I :- బీ.ఎస్సి. (హార్టికల్చర్) / బీఎస్సి (అగ్రికల్చర్).

బి) కేటగిరి – II :- హార్టికల్చర్ పాలిటెక్నిక్ డిప్లొమా కలిగినవారు

సి) కేటగిరి- III :- ఆర్డినరీ బీ.ఎస్సి. / ఎం.ఎస్సి. లలో హార్టికల్చర్ ఒక ఆప్షనల్ సబ్జెక్ట్ గా డిగ్రీ కలిగిన వారు (ఆంధ్రప్రదేశ్ లోని గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాల నుండి).

డి) కేటగిరి –IV :- బీ.ఎస్సీ. (బి.జెడ్.సి.) (ఆంధ్రప్రదేశ్ లోని గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాల నుండి)

పైన తెలిపిన క్రమములో కేటగిరీ వారీగా నియామకానికి ప్రాధాన్యత ఇవ్వబడును. అనగా కేటగిరీ-I నందు రిజర్వేషన్ రూల్స్ ను అనుకరిస్తూ నియామకము ప్రారంభించబడి అభ్యర్ధులు లేనిచో కేటగిరీ-II లోని అభ్యర్ధులు తో నియమించబడును. కేటగిరీ-II లోనూ అభ్యర్ధులు లేనిచో కేటగిరీ-III నకు ప్రాధాన్యత ఇవ్వబడును. అదే విధముగా కేటగిరీ-III లోనూ అభ్యర్ధులు లేనిచో కేటగిరీ-IV నకు ప్రాధాన్యత ఇవ్వబడును.

2) వయస్సు :- **01/07/2016 నాటికీ 18 సంవత్సరములు** నిండి గరిష్ట వయో పరిమితి 40 సంవత్సరములు లోపు కల్గియుండవలెను. యస్సి, యస్టి, బి.సి. మరియు పి.హెచ్. అభ్యర్థులకు వయో పరిమితి సడలింపును రూల్ నెం.12 (APS&SS రూల్స్) లో పేర్కొనబడిన విధముగా కల్పించబడును.

3) జీతభత్యములు :- నెలకు రూ.8,000/- కన్సాలిడేటెడ్ పద్ధతిపై ఇవ్వబడును.

4) స్థానికత (నేటివిటి):- అభ్యర్థుల స్థానికతను నిర్ధారించుటకు గాను 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివిన స్టడీ సర్టిఫికేట్ కాపీలను గజిటెడ్ అధికారి ధృవీకరణతో తప్పని సరిగా జతపరచవలెను. దీనితో పాటుగా సంబంధిత తహసిల్దార్ వారిచే ధృవీకరించబడిన స్థానికత సర్టిఫికేట్ కాపీలను జత చేయవలెను.

5) కుల ధృవీకరణ :- సంబందిత తహశీల్దార్ వారు ఇటీవల జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం కాపీని జతచేయవలెను.

6) ఎంపిక విధానము :- i. ఈ రిక్రూట్మెంట్ నందు ఎంపిక 80% విద్యార్హత ప్రతిభ ఆధారికంగా మరియు 20% ఇంటర్వ్యూ ఆధారికంగా జరపబడును.
   ii. ఈ రిక్రూట్ మెంట్ నందు 80% లోకల్ మరియు 20% నాన్ లోకల్ ఖాళీలను అనుకరించి (ఆంధ్రప్రదేశ్ లోని 13 జిల్లాలు మాత్రమే) అభ్యర్ధులతో ఎంపిక చేయబడును.
   iii. ఈ రిక్రూట్ మెంట్ నందు కాంట్రాక్టు పద్ధతిపై నియమించబడిన MPEO లకు తమ నియామకాన్ని క్రమబద్ధం నిమిత్తం ఎట్టి హక్కును కలిగియుండరు. ఏ సమయములోనైనా వీరిని సర్వీసు నుండి తొలగించే పూర్తి అధికారాలు నియామకపు అధికారికి కలవు.

7) **దరఖాస్తు విధానము:** పై నిబంధనలకు లోబడి ఆసక్తి గల అర్హత కలిగిన అభ్యర్థులు వారి దరఖాస్తులను, సంబంధిత సర్టిఫికెట్స్ జెరాక్స్ కాపీలను అటెస్టేషన్ చేయించినవి జత చేసి 29/07/2016 సాయంత్రం 5.00 గంటల లోపు ఉద్యాన ఉప సంచాలకులు, మొదటి అంతస్తు, కలెక్టర్ కాంప్లెక్స్, విజయనగరం -535 003 వారికి నేరుగా కానీ లేదా పోస్ట్ ద్వారా కానీ చేరునట్లు పంపగలరు. పూర్తి వివరముల కొరకై NIC వెబ్ సైట్ (vizianagaram.nic.in) నందు చూడగలరు. గడువు దాటిన తరువాత వచ్చే దరఖాస్తులు స్వీకరించబడవు మరియు తపాలాశాఖ వారి జాప్యమునకు ఈ కార్యాలయము ఎటువంటి భాద్యత వహించదు. అసంపూర్తి సమాచారము కలిగిన దరఖాస్తులు పరిగణలోనికి తీసుకోబడవు. ఈ విషయమై ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరములకు తావు లేదు. నిర్దిష్ట బయోడేటా ఫారమును ఈ కార్యాలయము నుండి నేరుగా పొందగలరు (ఈ కార్యాలయపు ఫోన్ నెం. 08922-275759).

గమనిక : పై రిక్రూట్ మెంట్ నకు సంబందించి ఏదైనా మార్పులు, చేర్పులు లేదా నిలిపి వేయుటకు సెలక్షన్ కమిటీకి పూర్తి అధికారము కలదు.

18/7/16

ఉద్యాన ఉప సంచాలకులు మరియు
MPEO (Horti) సెలక్షన్ కమిటీ మెంబర్ కన్వీనర్,
విజయనగరం జిల్లా

జిల్లా కలెక్టర్ మరియు
MPEO (Horti) సెలక్షన్ కమిటీ చైర్మన్
విజయనగరం జిల్లా

18/7/16 18/7/16